# రాహుల్ పాదయాత్రలో జనసంద్రమైన షాద్‌నగర్

-కార్నర్ మీటింగ్‌కు తరలివచ్చిన మహిళా లోకం
-ఆటపాటలతో అలరించిన కళాకారుల బృందం
-కనుచూపుమేర కనిపించిన జన సమూహం


కాంగ్రెస్ బైక్ ర్యాలీతో జన సంద్రాన్ని తలపించిన షాద్‌నగర్


రాహుల్ సభకు తరలివచ్చిన మహిళలు

**నందిగామ నవంబరు 1,ప్రభాతవార్త :** ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ పాదయాత్రలో షాద్‌నగర్ పట్టణం జనసంద్రమైంది.ఎక్కడ చూసిన కనుచూపుమేర జనం ఉప్పెన తరలివచ్చారు.షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆయా మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు,అభిమానులు కాంగ్రెస్ శ్రేణుల మోటర్ సైకిళ్ల ర్యాలీ కాంగ్రెస్ జెండాలతో ముంచెత్తింది.ఎక్కడ చూసిన రాహుల్,రేవంత్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను గెలిపించుకుందామని జనం జననీరాజనాలు పలికడం విశేషం.వీర్లపల్లి,చౌలపల్లి ,శ్యాంసుందర్ రెడ్డి,తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి,వెంకట్ రాంరెడ్డి,జమృత్‌ఖాన్,బాబర్ అలీఖాన్,జిల్లెల రాంరెడ్డి,జె.సుదర్శన్ గౌడ్‌ల అభిమానులు జై కాంగ్రెస్ ,జై రాహుల్,జై రేవంత్ ,జై శంకర్ అంటూ నినాదాలు చేస్తూ టపాకాయలు కాలుస్తూ సందడి చేశారు. మరోపక్క కళాకారుల ఆటపాట కార్నర్ మీటింగ్‌కు వచ్చిన జనాన్ని ఎంతగానో ఆకట్టుకుంది.మొట్ట మొదటి సారిగా రాహుల్ గాంధీ ,కాంగ్రెస్ ప్రచారంలో వీర్లపల్లి శంకర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.షాద్‌నగర్ సువర్ణాధ్యాయంగా చరిత్ర సృష్టించింది.

## షాద్‌నగర్‌లో రాహుల్ కార్నర్ మీటింగ్ సక్సెస్

**నందిగామ నవంబర్1,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సాధించిన కాంగ్రెస్ పార్టీ రుణం తెలంగాణ ప్రజలు తీర్చుకోవాలని,కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ విజయభేరీ మీటింగ్ బుధవారం సక్సెస్ అయింది.రాహుల్ సభ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగితేలారు.గత 50 సంవత్సరాల క్రితం ఇందిరా గాంధీ షాద్‌నగర్ నియోజకవర్గానికి రావడం ఆ తర్వాత షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపు కోసం షాద్‌నగర్ పట్టణంలోని ముఖ్యకూడలిలో కార్నర్ మీటింగ్‌లో భారీ మెజార్టీతో వీర్లపల్లి శంకర్‌ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించడం చరిత్రలో సువర్ణాధ్యాయంగా మిగిలింది.కార్నర్ మీటింగ్ కనివిని ఎరుగని రీతిలో దిగ్విజయం చేసిన షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# విద్యుత్తు షాక్‌తో చెలరేగిన మంటలు

- దగ్ధమైన వస్తువులు

**పూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త :**
విద్యుత్తు షాక్‌తో మంటలు చెలరేగి ఇంట్లోని వస్తువులు దగ్ధమైన సంఘటన పూడూరు మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామస్తుల కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామానికి చెందిన గడ్డం శ్వేత ఎస్‌బిఐ (మినీబ్యాంక్)సిఎస్‌పిగా పనిచేస్తున్నారు.అయితే బుధవారం ఉదయం అకస్మాత్తుగా ఇంట్లో విద్యుత్తు షాక్‌తో మంటల చెలరేగి బ్యాంక్‌కు సంబంధించిన పత్రాలతోపాటు రూ,2లక్షల20వేల నగదు,ల్యాప్‌ట్యాప్,డెస్క్‌టాప్,టివి,కుట్టు మిషన్ తదితర వస్తువులు కాలి బూడిదయ్యాయి.సుమారు రూ.4లక్షల50వేల వరకు నష్టపోయిన శ్వేత కుటుంబాన్ని ప్రభుత్వంవెంటనే ఆదుకోవాలని వారుకోరారు.

# షాద్‌నగర్‌లో రాహుల్ సభకు భారీగా జనం

## -ఈసారి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే : రాహుల్ గాంధీ



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్ నవంబర్ 1 (ప్రభాతవార్త)**
షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ విజయభేరి సభకు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వేలాది మందిభారీగా తరలివచ్చారు. బుదవారం సాయంత్రం జరిగిన ఈ సభకు టిపిసిసి నాయకులతోపాటు జిల్లా నాయకులు పెద్దమొత్తంలో హాజరయ్యారు.రాహులు గాంధీ సభకోసం స్థానిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్,మాజీ శాసన సభ్యుడు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అధ్యర్యంలో నియోజకవర్గం పరిధిలోని కేశంపేట, కొందుర్గు,కొత్తురు. నందిగామ, జిల్లెల చౌదరిగూడ, ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు రాహుల్ సభకు భారీగా జనసమీకరణ నిర్వహించారు. షాద్‌నగర్ పట్టణం మున్సిపాల్టీ పరిధిలోని ఆయా కాలనీల నుంచి జనసమీకరణ చేశారు. రాహుల్ ఈ సందర్భంగా ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ గ్రామీణ నిరుపేద ప్రజలను ఆర్థికంగా సామాజికంగా మరింత వెనుక బాటుకు గురిచేసిందని రాహుల్ అభిప్రాయ పడ్డారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన వాగ్దానాల్లో కనీసం ఒకటి గూడ అమలు చేయలేదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తప్ప బిఆర్ఎస్ పార్టీ పెద్దగా చేసిందంటు ఏమి లేదని ఆయన గుర్తు చేశారు.ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను తెలంగాణలో అమలు చేస్తామని ప్రకటించారు.ప్రతి నిరుపేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తామన్నారు.బిజెపి ఆర్ఎస్ఎస్ ఎన్ని విద్వేషాలు రెచ్చగొట్టిన తాము ప్రజల కోసం దేశం కోసం ప్రజల మధ్యన శాంతియుత యుద్ధం కొనసాగిస్తున్నామన్నారు.బిజెపి ప్రభుత్వం దేశ ప్రదాన్ని తన సభ్యత్వం రద్దు చేసినప్పటికి తాను శాంతియుతంగా పోరాటం చేశానని. రాష్ట్రంలో బిఆర్ఎస్ మద్యం, యిసుక భూకబ్జాలతో అనేక అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవవర్గం అభ్యర్థి వీర్లపల్లి శంకర్, మాజీ శాసన సభ్యుడు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి. కేశంపేట జడ్పీటిసి సభ్యురాలు తాండ్రా విశాలశ్రావణ్‌రెడ్డి,ఫరుఖ్‌నగర్ జడీటిసి సభ్యుడు వెంకట్రామ్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యుడు శ్యాంసుందర్‌రెడ్డి, ఎఎంసి ఛైర్మన్ ఎలగమోని యాదయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షుడు జి రాంరెడ్డి, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు జమృత్‌ఖాన్, బాబర్‌ఖాన్, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి, పి రఘు,పురుషోత్తంరెడ్డి,జంగని నర్సింహ్మా, కొమ్ము క్రిష్ణ.హరినాద్‌రెడ్డి,భూపతిరెడ్డి పాల్గొన్నారు.





# రాజకీయ పార్టీల నాయకులు అధికారులకు సహకరించాలి : కలెక్టర్ గౌతమ్

-కలెక్టరేట్‌లో జరిగిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 1, ప్రభాతవార్త**
జిల్లా వ్యాప్తంగ శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు అధికారులకు సహకరించాలని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల ప్రక్రియపై సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రశాంతంగ జరగటానికి రాజకీయ పార్టీల నాయకులు, పార్టీల వారు అధికారులకు సహకరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగ ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఓటర్ల జాబితాను ఇవ్వటం జరుగుతుందన్నారు. నామినేషన్లకు సంబంధించి ఆయా పార్టీలు సువిధ యాప్ ద్వారా 48గంటల ముందుగానే ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే రిటర్నింగ్ అధికారి ద్వారా అనుమతి పొందాల్సి ఉంటుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్,ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు,సిబ్బంది, మీడియా ప్రతినిధులకు అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు, సి-విజిల్ యాప్ గురించి వివరించారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. జిల్లా వ్యాప్తంగ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలతో పాటు అక్కడ ఏమైనా మౌళిక వసతులు, అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. దీంతో పాటు ఫారం 6,7,8కు సంబంధించి వికలాంగులు, 80 సంవత్సరాలు నిండిన వారు పోలింగ్ కేంద్రానికి రాలేని వారికి కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఇప్పటికే జిల్లాలో ఎంసిసి,ఎంసిఎంసి,స్టాటిక్ సర్వేలైన్ టీమ్, వీడియో సర్వేలైన్ టీమ్, డిస్ట్రిక్ట్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బంధీగ పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలోల్ల ఎన్నికల కమిషన్ సూచనల మేరకు అధికారులు విధులు నిర్వహిస్తారని అన్నారు. ఈ విషయంలో రాజకీయ పార్టీల వారు సహకరించాలని కోరారు. రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఎన్నికల ఖర్చును బృందానికి తప్పని సరిగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. పోస్టల్ బ్యాలెట్ వివరాలను రాజకీయ పార్టీల వారికి ఆయన సూచించారు. జిల్లాలో ఎన్నికల నామినేషన్ మొదలు కొని ఓటింగ్ కౌంటింగ్ ప్రక్రియ వరకు ప్రశాంతవాతావరణంలో నిర్వహించేలా సహకరించాలని ఆయన సూచించారు. కొందరు రాజకీయ పార్టీల నాయకులు కొన్ని సమస్యలను జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకరాగ వాటికి కలెక్టర్ సానుకూలంగ స్పందించారు. ఏమైనా సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావాలని, పలు సందేహాలను కూడ కలెక్టర్ గౌతమ్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, తదితరులు

# అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వర్తించాలి

-జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి


ఎన్నికల పోలింగ్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి,నారాయణరెడ్డి

**వికారాబాద్,నవంబర్ 01, ప్రభాతవార్త:**
అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించా రు. బుధవారం వికారాబాద్ పటణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శిక్షణ కేంద్రాలను సందర్శించిన సందర్భంగా పిఓలు, ఏపిఓ పోలింగ్ ప్రక్రియపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి గొడవలకు తావీయకుండా సమర్థవంతంగా పని చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ లెట్స్ ను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధానాన్ని తెలుసుకోవాలని, ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే మాస్టర్ ట్రైనీస్ ను సంప్రదించి అనుమానాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధి నిర్వహణలో పనిచేసే అధికారులు సమన్వయంతో పని చేస్తూ పోలింగ్ వసతులను సమకూర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. బాధ్యతాయుతంగా పోలింగ్ విధులను నిర్వహించి, ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. జిల్లా కలెక్టర్ తో పాటు వికారాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి చక్రపాణి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# రైతు బీమా చేసిన మొనగాడు మన సిఎం కెసిఆర్

-అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు పెరుగుతున్నవి
-చేవెళ్ల ఎంపి గడ్డం రంజీత్‌రెడ్డి వెల్లడి


చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో పార్టీలో చేరిన చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ నత్తి క్రిష్టారెడ్డి వర్గం

**చేవెళ్ల, నవంబర్ 1, ప్రభాతవార్త**
రైతులకు బీమా చేసిన మోనగాడు మన సిఎం కెసిఆర్అని, ప్రపపంచంలో ఎక్కడ చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీమా చేసిన రైతు బాంధవుడుగా పెరు సంపాదించుకున్నారని చేవెళ్ల ఎంపి గడ్డం రంజీత్‌రెడ్డి అన్నారు. బుదవారం చేవెళ్ల మండల కేంద్రంకు చేందిన చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ నత్తి క్రిష్టారెడ్డి,గుత్తి మల్లేష్, మంగళి ప్రశాంత్‌లతో పాటు సుమారు 50 మంది చేవెళ్ల ఎంపి గడ్డం రంజీత్‌రెడ్డి సమక్ష్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.అనంతరం ఎస్సీకాలనీలో చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపి గడ్డం రంజీత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కనివిని ఎరుగని అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రంపంచ దేశాల్లోసాద్యం కాని బీమాను తెలంగాణలో రైతుబీమాను చేపించి రైతు బాంధవుడుగా పెరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంలో తెలంగాణ ప్రభుత్వం ముందుందన్నారు. రైతు బందుతో పాటు రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రజల కోసం పాటు పడుతున్న ఎకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కటేనని ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీలో నాయకులు గుత్తి మల్లేష్, ఆను, కోజ్జంకి సుదర్శన్, బీర్ల నర్సింలు, అత్తెల్లి బాస్కర్‌రెడ్డి, నాయక్, మంగలి ప్రశాంత్, సాయి,సి.శ్రీనివాస్, హరిష్, వీరేష్‌గౌడ్, మణి,మహిపాల్,నత్తిపాపిరెడ్డి,అద్వర్యంలో చాలా మంది చేరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిపి మాల్గారి విజయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, మాజీ ఎంపిపి బాల్‌రాజ్, నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, మంగళి యాదగిరి, బ్యాగరి నర్సింలు, దండు సత్యనారాయణ, జూకన్నగారి జైపాల్‌రెడ్డి, మల్లారెడ్డిగూడ శ్రీనివాస్‌రెడ్డి, వైన్స్ శ్రీను, మల్గారి రఘుపతిరెడ్డి, కనకమామిడి శివశంకర్‌రెడ్డి,మంగళి వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

# కొడంగల్‌లో రసవత్తరంగా మారుతున్న రాజకీయాలు

-జంపింగ్ జపాంగ్‌లతో రోజురోజుకు మారుతున్న సమీకరణలు
-ఎన్నికల్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి
-పట్టుకోసం పట్నం బ్రదర్స్
-పదును పెడుతున్న కాంగ్రెస్

**కొడంగల్,నవంబర్ 1ప్రభాతవార్త**
ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొడంగల్‌లో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. జంపింగ్ జపాంగ్‌లతో నియోజకర్గంలో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి.రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టా త్మక అసెంబ్లీ స్ధానాల్లో కొడంగల్ ఒకటి.అందులోను పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి పోటీ చేస్తున్న స్ధానం కావడంతో రాష్ట్రంలోనే కొడంగల్‌కు ప్రత్యేక స్ధానంగా పేరుంది.గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అదిష్టా నం ప్రత్యేక దృష్టి సారించి పట్నం బ్రదర్స్‌లో ఒకరైన పట్నం నరేందర్‌రెడ్డిని బరిలోకి దించి రేవంత్‌రెడ్డిని ఖంగు తినిపించారు.అదే ఊపుతో ఈ సారి కూడా నరేందర్‌రెడ్డిని బరిలోకి దించడంతో పాటు ఎలాగైనా ఈ సారి కూడా ఎన్నికల్లో గెలిచి పీసీసీ అద్యక్షుడిని ఓడించేందుకు అస్త్రాలను సిద్ధం చేస్తుంది. అందులో బాగంగా ఎన్నికలకు కొద్ది రోజుల ముందే పట్నం బ్రదర్స్‌లో ఒకరైన మహేందర్‌రెడ్డికి మంత్రి పదవిని కట్టబెట్టి కొడంగల్ ఎన్నికల బాధ్యతలను అప్పగించారు.అదే సమయంలో ఈసారి కూడా ఎలాగైన గెలుపొంది పట్టు సాధించాలని పట్నం బ్రదర్స్ ప్రయత్నాలు చేస్తున్నారు.పగలంతా ప్రచారాలతో తిరుగుతు రాత్రి వేళల్లో కాంగ్రెస్ అసంతృప్తులతో మంతనాలు చేస్తు తమవైపు తిప్పుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.ఇదిలావుండగా గత ఎన్నికల్లో ఓటమిని గుణపాఠంగా తీసుకున్న రేవంత్‌రెడ్డి ఈ సారి ఎన్నికల్లో ఘన విజయం సాధించి పట్నం బ్రదర్స్‌పై రివేంజ్‌తో పాటు బీఆర్ఎస్ గుణపాఠం చెప్పాలని కంకణం కట్టుకున్నారు.అదే క్రమంలో గత 6 నెలల క్రితం నుంచే తన మెదడుకు పదును పెట్టారు.ముందుగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకొని తన గెలుపు బాధ్యతలను అప్పగించారు.గురునాథ్‌రెడ్డితో పాటు పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, కొడంగల్ మున్సిపల్ ఛైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డిలు తమదైన శైలీలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ముమ్మరంగా కృషి చేస్తున్నారు.నియోజకవర్గంలో కాంగ్రెస్‌లోకి చేరికల పరంపర కొనసా గిస్తు కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ప్రణాళికా బద్ధంగా ప్రయత్నిస్తున్నారు.కాగా పట్టుకోసం పట్నం బ్రదర్స్ ప్రయత్నిస్తుండగా అదేస్దాయిలో కాంగ్రెస్ విజయంతో రివేంజ్ తీసుకోవాలని ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తుండడం విశేషం.

# కెసిఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం ఖాయం : మంత్రి మహేందర్‌రెడ్డి

**కొడంగల్,నవంబర్ 1ప్రభాతవార్త**
అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలుతో దేశంలోనే తెలంగాణా ఆదర్శంగా నిలస్తున్న సీఎం కేసీఆర్ ఈ సారి ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర సమాచార,పౌరసంబంధాలు,గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిలు అన్నారు.బుధవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి, ఉడిమేశ్వరం,ఆలేడ్, పెద్దనందిగామ, హుస్సేన్ పూర్,ప్యాలమద్ది,చిన్ననందిగామ తదితర గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వచ్చేది కారు సర్కరే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్ సారే నంటూ బీఆర్ఎస్ వైపు స్కీంలు..కాంగ్రెస్ వైపు స్కాంలు అని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మే పరిస్దితుల్లో కొడంగల్ ప్రజలు లేరని అన్నారు.దేశానికే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న బీఆర్ఎస్ సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు చెందిన నేతలు చేస్తున్న విష ప్రచారాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఎక్కడికక్కడ తిప్పికొడుతున్నారని పేర్కొన్నారు.గత 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో జరిగిన ప్రగతి 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గానికి పట్టిన దుర్గతి కండ్లకు కడుతు అభివృద్ధి,సంక్షేమ పథకాలు ముందుకు దూసుకుపోతున్నాయని అన్నారు.గతంలో ఎమ్మెల్యేగా కొనసాగిన రేవంత్‌రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి చేసింది ఏమి లేదని ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.ఏనాడు గ్రామాల్లో ప్రజల సమస్యలను పట్టించుకోని రేవంత్‌రెడ్డి ప్రస్తుతం ఎన్నికల వేళ 6 గ్యారెంటీలు అంటూ ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తున్నాడని ఎద్దేవా చేశారు.పక్క రాష్ట్రంలో కర్నాటలో అధికారంలో కాంగ్రెస్ 6 గ్యారెంటీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.తాను ఎమ్మెల్యేగా 5 సంవత్సరాల కాలంలో ఇంటింటికి మిషన్ బగీరథ నీరు,రైతు బంధు,కళ్యాణలక్ష్మీ,రైతుభీమా తదితర పథకాలతో పాటు గ్రామాల్లో సీసీ రోడ్లుతో అభివృద్ధి పరిచానని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మొసపోతే గోసపడుతామని,కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు కష్టాలు తప్పవని ప్రజలకు వివరించారు.మరో సారి అవకాశం ఇస్తే గ్రామాల్లో అసంపూర్తి పనులను పూర్తి చేసి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసుదన్‌యాదవ్,దామోదర్‌రెడ్డి,కురువ మధు,ఎంట్ల మల్లయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

# నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

-మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 1, ప్రభాతవార్త**
జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల సందర్భంగ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయాలని, ఈ నెల 3వ తేదీ నుంచి 10వరకు ప్రతి రోజు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి వెళ్లటానికి అనుమతి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీల వారు నామినేషన్ వేసేందుకు 48గంటల ముందు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల నామినేషన్ మొదలు కొని ఓటింగ్ ప్రక్రియ,కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతవాతావరణంలో నిర్వహించేలా పూర్తి స్థాయిలో పకడ్బంధీగ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ఆయా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. మేడ్చల్‌కు సంబంధించి కీసరలోని ఆర్డీవో కార్యాలయంలో, మల్కాజ్‌గిరికి సంబంధించి డిప్యూటీ కమిషనర్ మల్కాజ్‌గిరి కార్యాలయంలో, కుత్బుల్లాపూర్‌కు సంబంధించి డిప్యూటీ కమిషనర్ కార్యాలయం కుత్బుల్లాపూర్‌లో, కూకట్‌పల్లికి సంబంధించి డిప్యూటీ కమిషనర్ కార్యాలయం కూకట్‌పల్లిలో, ఉప్పల్‌కు సంబంధించి డిప్యూటీ కమిషన్ కార్యాలయం ఉప్పల్‌లో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ గౌతమ్ వివరించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగ మేడ్చల్‌కు ఆర్డీఓ రాజేశ్‌కుమార్, మల్కాజ్‌గిరికి రవికుమార్, కుత్బుల్లాపూర్‌కు సైదులు పులి, కూకట్‌పల్లికి శ్యామ్‌ప్రకాశ్, ఉప్పల్‌కు అభిషేక్ ఆగస్త్యలు ఇఆర్ఓలుగా వ్యవరిస్తారని కలెక్టర్ గౌతమ్ వెల్లడించారు.

## మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముదిరాజ్ కులస్తుల ఆత్మీయ సమ్మేళన సదస్సుకు ఏర్పాట్లు


అన్నోజిగూడలో సమావేశమైన మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముదిరాజ్ నాయకులు.

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముదిరాజ్ కులస్తుల ఆత్మీయ సమ్మేళన సమావేశం త్వరలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ముదిరాజ్ సంఘ ప్రతినిధులు తెలిపారు. ఘట్‌కేసర్ మండలం అన్నోజిగూడలో బుధవారం బీఆర్ఎస్ ముదిరాజ్ నాయకులు సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని ముదిరాజ్ నాయకులు ప్రజాప్రతినిధులతో మండలాలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో గల నాయకుల అందరితో విరివిగా చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. గత 9 యేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజ్ కులస్తులకు చేసిన అభ్యున్నతి, చేయూత తదితర విషయాలపై ఆత్మీయ సమ్మేళనంలో చర్చించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ముదిరాజ్ నాయకులందరితో చర్చించి ఆత్మీయ సమ్మేళనం సదస్సు వేదిక, తేదిని వెల్లడిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మేడ్చల్, కీసర, శామీర్‌పేట్, ఘట్‌కేసర్ తదితర మండలాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన ముఖ్యుల్లో వెంకటాపూర్ శ్రీ బాలాజీ దేవాలయ కమిటీ చైర్మన్ ఊదారి వేణుగోపాల్ ముదిరాజ్, వెంకటాపూర్ సర్పంచ్ భర్త నీరుడి శ్రీనివాస్ ముదిరాజ్, కొర్రెముల గ్రామ ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, కీసర మండల బీఆర్ఎస్ పార్టీమాజీ అధ్యక్షుడు ఎం. రవికుమార్ ముదిరాజ్, నాయకులు నరేందర్, అశోక్, ఆంజనేయులు, శ్రీనివాస్, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడిగా నర్సింహా



**కీసర నవంబర్1,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ కీసర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చినింగని నర్సింహ్మా నియామితులయ్యారు.మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ చైర్మన్ పత్తి కుమార్ ,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీసి సెల్ అధ్యక్షుడు కుర్రి మహేష్ కుమార్ చేతుల మీదుగా కీసర మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చినింగని నర్సింహ్మాకు కాంగ్రెస్ పార్టీ కీసర మండల ఎస్సీసి సెల్ అధ్యక్షుడిగా నియమకపు పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు.అనంతరం చినింగని నర్సింహ్మా మాట్లాడుతూ...తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల కృష్ణ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి,కీసర గ్రామశాఖ అధ్యక్షుడు రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుంది

-చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన బీంభరత్


చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామేన బీంభరత్ సమక్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చేవెళ్లకు చేందిన గుంజరీ శ్రీశైలం

**చేవెళ్ల, నవంబర్ 1, ప్రభాతవార్త** చేవెళ్ళ నియోజకవర్గంలో రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీకి అదరణ పెరుగుందని, కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం సంతరించుకుందని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన బీంభరత్ అన్నారు.బుదవారం చేవెళ్ల గ్రామానికి చేందిన గుంజరి శ్రీశైలం, గాండ్ల సత్యనారాయణ, సాలే దర్శన్, గుంజరి నరేష్, పరీర్ బాయ్‌లు చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన బీంభరత్ సమక్యంలో చేరారు. ఈ సందర్బంగా చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన బీంభరత్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీకి పూర్వవైభవం సంతరించుకుటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ది సాధ్యపడుతుందన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన గర్తింపుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటి అద్యక్షుడు చింపుల సత్యానారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి,పీసరి సురేందర్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి ఆగిరెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు రెడ్డిశెట్టి మదుసూదన్‌గుప్తా, చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు బండారు వెంకట్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి : హితీష్‌రెడ్డి

**బొంరాస్‌పేట్,నవంబర్1,ప్రభాతవార్త :** కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తనయుడు పట్నం హితీష్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండల పరిధిలోని వడిచర్ల,కొత్తూర్ తదితర గ్రామాలలో పర్యటించి యువకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటువేసి పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభాన్‌రెడ్డి,ఉపసర్పంచ్ కృష్ణయ్య,యూత్ నాయకులు మహేందర్,పార్టీ నాయకులు హరిశ్వర్‌రెడ్డి, సలీం, పార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### గురునాథరెడ్డిని కలిసిన ఏఐసీసీ పరిశీలకులు సెల్వరాజ్

**కొడంగల్,నవంబర్ 1ప్రభాతవార్త :** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని ఏఐసీసీ పరిశీలకులు సెల్వరాజ్ కలిశారు. బుధవారం పట్టణంలోని చౌరస్తా ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే అతిధి గృహంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా ఇరువురు రాజకీయాలపై కొద్దిసేపు చర్చించుకున్నారు. వికారాబాద్ జిల్లాతో పాటు కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతపై ఏఐసీసీ పరిశీలకుడికి మాజీ ఎమ్మెల్యే వివరించారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు సోమశేఖర్, ఎండీ.ముస్తాక్,అసీఫ్‌ఖాన్,కుమ్మరి మొగులయ్య ఉన్నారు.


మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని కలిసిన ఏఐసీసీ పరిశీలకులు సెల్వరాజ్

# జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు

-నగదు, ఆభరణాలపై ప్రత్యేక నిఘా
-జిల్లాలో ఇప్పటి వరకు నగదు రూ.17.64కోట్లు, ఆభరణాలు రూ.24.66కోట్ల స్వాధీనం
-మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వెల్లడి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 1, ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగ ఎన్నికల సందర్భంగ విస్తృతంగ తనిఖీలు నిర్వహిస్తూ నగదు, ఆభరణాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు, జిల్లాలో ఇప్పటి వరకు నగదు రూ.17.64 కోట్లు, ఆభరణాలు రూ.24.66కోట్ల విలువ గల వాటిని తనిఖీల్లో స్వాధీనం చేసుకోవటం జరిగిందని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ పలు చోట్ల విస్తృతంగ తనిఖీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. అధికారులు, పోలీసులు తనిఖీలు చేసి రూ.17కోట్ల64లక్షల 10వేల901రూపాయలు నగదును, రూ.24కోట్ల66 లక్షల,92వేల170 విలువ చేసే ఆభరణాలు, 84, 445లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించి 508కేసులు నమోదు అయినట్లు, 262మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ సెల్ ఆధ్వర్యంలో ప్రతి రోజు జప్తు చేసిన నగదు, ఆర్టికల్స్ అప్పీలుపై విచారణ నిర్వాహణ జరుగుతుందని, తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న రూ.4,20,90,417నగదును తిరిగి అప్పగించటం జరిగిందన్నారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధికారుల అన్ని రకాల ధృవపత్రాలు పరిశీలించి అన్ని రకాల ఆధారాలు సరిగ్గా ఉన్న కేసులకు సంబంధించి రూ.4,20,90,417నగదును సంబంధిత వ్యక్తులు సరైన ఆధారాలు సమర్పించటంతో తిరిగి నగదును విడుదల చేశామని కలెక్టర్ గౌతమ్ వివరించారు. గ్రీవెన్స్ కమిటీకి 185కేసులు రాగా వీటిలో 141కేసులు డిస్పోజ్ చేసినట్లు ఆయన వివరించారు. ఆరు కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు కాగా ఐటి శాఖకు సంబంధించి ఒకటి, కమర్షియల్ ట్యాక్సు సంబంధించి 2కేసులు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారులు, పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తున్నట్లు, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నగదు, ఆర్టికల్స్ తీసుకువెళ్లె టపుడు సరైన రశీదులు, ధృవీకరపత్రాలు వెంట ఉంచుకోవాలని, తనిఖీల సమయంలో వాటిని చూపించాలని అన్నారు. రూ.50వేల రూపాయల కన్నా ఎక్కువ నగదు తరలించరాదని ఆయన స్పష్టం చేశారు. వీటికి సంబంధించి కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ కమిటీని ఎఫ్-12లో సంప్రదించాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు.

**..జిల్లాలో ఎగ్జిట్‌పోల్స్,ప్రసారాలు, ప్రచురణలపై నిషేధం..కలెక్టర్**

జిల్లాలో ఎక్జిట్ పోల్స్,ప్రసారాలు, ప్రచురణలపై ఎన్నికల సంఘం నిషేధం విధించినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎక్జిట్ పోల్స్ ప్రభావం ఎన్నికలపై పడే అవకాశం ఉన్నందున ప్రజా ప్రాతినిద్యం చట్టం-1951 లోని సెక్షన్ 126ఏ ప్రకారం ఎలాంటి ఎగ్జిట్‌ఫోల్స్ నిర్వహించరాదని, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచురణలు, ప్రసారాలు చేయరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 7వ తేదీన ఉదయం 7గంటల నుంచి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 6.30గంటల వరకు ఎక్జిట్‌ఫోల్స్‌పై ప్రసారాలు, ప్రచురణలపై నిషేధం అమలులో ఉంటుందని ఆయన వివరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగ రెండేళ్ల జైలు శిక్ష, జరిమానా లేదా రెండు ఉంటాయని ఎన్నికల సంఘం పేర్కొన్నట్లు కలెక్టర్ వివరించారు.

## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఆకర్షితులౌతున్న యువత : మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:** దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని మంత్రి మల్లారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుండి తమ పార్టీలో చేరికలు అధికం అయ్యాయని అన్నారు. ప్రధానంగా రాజా నాయక్ నాయకత్వంలో పెద్ద ఎత్తున యువత బీఆర్ఎస్‌లోకి రావడాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శివాస్ ఫంక్షన్ హాలులో బుధవారం రాజా నాయక్ ఆధ్వర్యంలో దాదాపు ఐదు వందల మంది యూత్ కార్యకర్తలు ఆయా పార్టీల నుండి మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రాజా నాయక్ చేరిక సందర్భంగా పెద్ద ఎత్తున యువకులు ర్యాలీగా తరలివచ్చారు. పార్టీలో చేరడానికి వచ్చిన వారికి మంత్రి మల్లారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు తన గెలుపు కొరకు కృషి చేయాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించి ప్రచారం చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో రాజా నాయక్‌తో పాటు విక్రమ్ ముదిరాజ్ లతో వారి అనుచర గణం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, సీఎంఆర్ హెల్త్ సిటీ చైర్మన్ సిహెచ్. భద్రారెడ్డి, పార్టీ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శివాస్ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో యూత్ నాయకుడు రాజా నాయక్‌కు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి మల్లారెడ్డి.

## అలియాబాద్‌లో పోలీసు బలగాల ఫ్లాగ్ మార్చ్


.అలియాబాద్‌లో ఎన్నికల సందర్భంగ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసుల బలగాల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 1, ప్రభాతవార్త** ఎన్నికలను పురస్కరించుకుని అలియాబాద్ గ్రామంలో శామీర్‌పేట పోలీసులతో పాటు కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో శామీర్‌పేట పోలీసులతో కలిసి కేంద్ర ఆర్మీ పోలీసు బలగాలు ఫ్లాగ్ మార్చ్ ప్రదర్శన నిర్వహించాయి. కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో జరగటానికి పోలీసులు, కేంద్ర బలగాలు పర్యటించి ప్రదర్శనలు నిర్వహించటం జరిగింది. శామీర్‌పేట పోలీస్ ఎస్ఐలు చంద్రశేఖర్, మునీందర్, సిబ్బంది, కేంద్ర ఆర్మీ బలగాలు అలియాబాద్‌లో ప్రదర్శనగ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలను చైతన్యం చేయటానికి పోలీసు బలగాలు పర్యటించారు.

### నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిపై పునరాలోచించాలి

కాంగ్రెస్ పార్టీ కౌడిపల్లి డివిజన్ బ్లాక్ అధ్యక్షుడే యేల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి

**కొల్చారం, నవంబర్ 1 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ విషయంలో అధిష్టానం పునరాలోచించాలని నియోజకవర్గంలో అత్యధికంగా బీసీ ఓటర్లు ఉన్నారని, నర్సాపూర్ టికెట్ బిసి వర్గానికే కేటా యించాలని ఆ పార్టీ కౌడిపల్లి డివిజన్ బ్లాక్అధ్యక్షులు యేల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, యువత విభాగం మండల అధ్యక్షులు దర్జి రాజు, చిన్నఘన్‌పూర్ గ్రామ అధ్యక్షులు పుల్లబోయిన మల్లేషంలు అన్నారు. బుధవారం కొల్చారం మండలపరిధిలోని చిన్నఘనపూర్‌లోని గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ నేతలు విలేఖరుల సమావేశం నిర్వహించారు. బలం,బలగంలేని ఆవుల రాజిరెడ్డికి టికెట్ కేటాయించడంపై నేతలు మండి పడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ కోవర్టు ఆవుల రాజిరెడ్డికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడం ఎంటని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు.నర్సాపూర్ నియోజక వర్గంలో బీసీ నేతలు అత్యధికంగా ఉన్నారని, బీసీ నేతకే నర్సా పూర్ టికెట్ ఇవ్వాలని కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యేల్లు గారి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొల్చారం మండల యువత విభాగం అధ్యక్షులు దర్జి రాజు, చిన్న ఘన్‌పూర్ గ్రామ అధ్యక్షులు పుల్లబోయిన మల్లేషంలు డిమాండ్ చేశారు. విలేఖరుల సమావేశంలో ఎన్ఎస్‌యుఐ నర్సాపూర్ అసెంబ్లీ ఇంచార్జి ఆంజనేయులు, మెదక్ యువజన విభాగం నాయకులు శివ ప్రసాద్‌గౌడ్, కాంగ్రెస్ నేతలు తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ గెలుపును ఎవరూ ఆపలేరు

**కొండపాక, నవంబర్ 1, ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ గెలుపును ఎవరూ ఆపలేరని మండల ఎన్నికల సమన్వయకర్త, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం కుకునూరుల్లి మండల పరిధిలోని లకుదారం గ్రామంలో రైతుబంధుసమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేవి రవీందర్‌తో బిఆర్ఎస్ నాయకులు కలిసి సీఎం కేసీఆర్ తరపున ఇంటింటి ప్రచారం ప్రారంభించారు.గజ్వేల్ నియోజకవర్గ దశ దిశ మార్చిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. మూడవసారి కూడా సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరిగుతూ ఓటు వేయాలని కోరారు. లకుడారంతోపాటు మధిర గ్రామాలైన కోలోనివంపు, కాకులగడ్డలోనూ వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొల సద్గుణ, సర్పంచులు కందూరి కనకవ్వ, కొల శ్రీనివాస్, కిరణ్ కుమార్ చారి, బచ్చలి మహిపాల్, కనకయ్య, తాడేం దశరథం, ఎంపిటిసి భూములుగౌడ్, ప్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్, కొండపోచమ్మ టెంపుల్ డైరెక్టర్ లక్ష్మణ్, రాజు, నరేందర్ ఆత్మ కమిటీ డైరెక్టర్‌లు లగిశెట్టి కనకయ్య, పాల శంకర్, మధుసూదన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, పాల్గొన్నారు.

### గోపాలమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**నర్సాపూర్, నవంబర్ 1,ప్రభాతవార్త:** నర్సాపూర్ క్లస్టర్‌లో గోపాలమిత్రల పనితీరును పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా ఏడి కొండల్‌రెడ్డి పరిశీలించారు. బుధవారం నర్సాపూర్ క్లస్టర్ పరిధి లోని రుస్తుంపేట సీతారాంపూర్, నర్సా పూర్ తదితర గ్రామాల్లో గోపాల మిత్ర కేంద్రం, పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ మాచనూరి శ్రీశైలంయాదవ్, సూపర్‌వైజర్ సత్యనారాయణతో కలిసి పరిశీలించడం జరిగింది.అనంతరం గోపాలమిత్రలు గ్రామాలకు వస్తున్నారా? అందుబాటు లో ఉంటున్నారా ? సక్రమంగా విధులు నిర్వ హిస్తున్నారా లేదా అని రైతు లను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాలమిత్ర సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేగాక విధులు సక్రమంగా నిర్వహించాలని గోపాల మిత్రలకు సూచించారు. కార్యక్రమంలో గోపాలమిత్రలు, రైతులు పాల్గొన్నారు.

### పలు అభివృద్ధిలపై అవగాహన ఒప్పందం

**శామిర్‌పేట నవంబర్1,ప్రభాతవార్త :** సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్(హైసీయా) మేరిలాండ్‌లోని మోంట్ గోమరి కౌంటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఒప్పందంలో భాగంగా హైదరాబాద్,మోంట్ గోమరీ కౌంటీ మధ్య స్టార్టప్,ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నట్లు ఆయా సంస్థల ప్రతినిధులు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ఒప్పందం కుదుర్చుకోవటంలో సిగ్నిటి టెక్నాలజీస్ కీలక పాత్ర పోషించింది.మంగళవారం సిగ్నిటీ చైర్మన్,ఎండి సీవి సుబ్రమణ్యాం సమక్షంలో హైసియా ప్రెసిడెంట్ మనీషా సాబు,మోంట్ గోమరీ కౌంటీ ఎగ్జిక్యూటివ్ మార్క్ ఎల్రీవ్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

## కంపెనీ ముందు కార్మికుల నిరసన


గుండ్లపోచంపల్లిలో మయూర కంపనీ ముందు నిరసన తెలిపుతున్న కార్మికులు

**మేడ్చల్, నవంబర్ 1. ప్రభాతవార్త :** యూనియన్‌లో చేరిన కార్మికులను కంపనీ మేనేజ్‌మెంట్ వేధించడం తగదని బీఆర్‌టీయూ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ అన్నాడు. కార్మికులపై వేదింపులు మానుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో గుండ్లపోచంపల్లి పరిధిలోని మయూర కంపనీ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం బీఆర్‌టీయూలో చేరిన కార్మికులను కంపనీ మేనేజర్ వీరభద్రరావు, హెచ్‌ఆర్ జోసఫ్‌లు విదుల పరంగా ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమంగా బౌతిక దాడులు చేయిస్తున్నారని ఆరోపించాడు. కార్మికులకు రావాల్సిన కేపిఐ బోనస్ సక్రమంగా ఇవ్వలేదని , సస్పెన్షన్ వేటుకు గురిచేస్తున్నారని తెలిపాడు. యాజమాన్యం స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని, లేదంటే యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వయిస్తామని హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు బాలమల్లేష్, నర్సింహ, నాయకులు శ్రీను, మదుసూధన్‌రెడ్డి, మహేష్, ప్రసాద్‌రావు, మురళి, వెంకట్రావు, ధర్మారావు, మహేష్‌తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష

-ఎంఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, నవంబర్ 1 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయన్నారు. కెసిఆర్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను కాపీకొట్టి కేంద్ర ప్రభుత్వం దేశంలో అమలు చేస్తుందన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలతో తెలంగాణ నేడు దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి పంగ మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, ఎంపిపి అమరావతి, బిఆర్ఎస్ మండల సమన్వయ సమితి సభ్యుడు పండరి రవీందర్‌రావు, కొడకండ్ల ఎంపిటిసి అశోక్, బిఆర్ఎస్ నాయకులు భాస్కర్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణాగౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చిన్నమల్లయ్య, రమేష్‌గౌడ్, వేణు, మనోహర్‌రావు, భాస్కర్, శివకుమార్, నరేష్, ముకేష్, వెంకట్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్య సేవలను ప్రోత్సహించేందుకు గీతా ఆవిష్కరణ

**శామిర్‌పేట నవంబర్1,ప్రభాతవార్త :** విశ్వసనీయ బ్రాండ్ విక్స్ కాఫ్ డ్రాప్స్,దేశంలోని బధిరుల సంస్థలకు విద్య,అవగాహన మరియు సేవల అందుబాటును ప్రోత్సహించేందుకు అంకితమైన సంస్థ ఇండియా సైనింగ్ హ్యాండ్స్‌తో కలిసి విక్స్ ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతాన్ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది.ఈ నెల ప్రారంభంలో ఖోల్ ఇండియా బోల్ చీర్ గీతాన్ని ఆవిష్కరించేందుకు యువరాజ్ సింగ్‌తో చేతులు కలిపి,ఛాంపియన్‌లు తమ జట్టును ఉత్సాహపరిచేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది.

## సిఎం కెసిఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయం

**మర్కుక్, నవంబర్ 1 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం గణేష్‌పల్లి వద్ద శ్రీబాట లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో కెసిఆర్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా గణేష్‌పల్లిలో బిఆర్ఎస్ నేతలు గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచా రం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో ఎమ్మెల్యేగా మూడోసారి కెసిఆర్ లక్ష పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించి హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కానున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్, సర్పంచ్ మంజుల శ్రీరాములు, నాచారం మాజీ చైర్మన్ హరిపంతులు, బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య, సర్పంచ్‌లు లక్ష్మీరాములుగౌడ్, భాగ్య బిక్షపతి, నర్సింలు, భాస్కర్, మాధవి రాజిరెడ్డి, ఎంపిటిసి నరేందర్, నాయకులు పత్తి బాబు, సంతోష్‌రెడ్డి, సాయిని మహేష్, తుమ్మల కనకయ్య, ఉపసర్పంచ్‌లు స్వామి, మహేష్, ఏఎంసి డైరెక్టర్లు రాందాస్‌గౌడ్, ప్రవీణ్‌చారి, మహేష్, నర్సింలు, మల్లేశం, రాములుగౌడ్, బాల్‌నర్సయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు


రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కార్యకర్తలు.

**బొంరాస్‌పేట్,నవంబర్1,ప్రభాతవార్త :** టీపిసిసి అధ్యక్షులు,ఎంపి రేవంత్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లోని అయన నివాసంలో బొంరాస్‌పేట్ మండల పరిధిలోని గట్టేగానితాండకు చెందిన తుకారామ్ అధ్వర్యంలో టేకులగడ్డ తాండ,సాలీండపూర్,మాలకుంటతాండకు చెందిన 100మంది నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరడం జరిగిందని పార్టీ నాయకులు తెలిపారు.కాంగ్రేపార్టీ ప్రటించిన 6గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.ప్రజలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంను ఇచ్చిన కాంగ్రేస్‌పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కొడంగల్ ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డిని గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

### ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ శంకర్


వాహనాలను తనిఖీ నిర్వహిస్తున్న ఎస్ఐ శంకర్.

**బొంరాస్‌పేట్,నవంబర్1,ప్రభాతవార్త :** హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి 163పై బొంరాస్‌పేట్ ఎస్ఐ శంకర్ సిబ్బందితో కలిసి తుంకిమెట్లలో తనిఖీలు నిర్వహించారు.బుధవారం జాతీయ రహదారిపై ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు నిబంధనలను పాటించాలని అయన సూచించారు.వాహనాలలో ఉన్న బ్యాగులు,వాటిలో ఉన్న నగదుతోపాటు ఆర్‌టీసి బస్సులను కూడా అయన తనిఖీలు నిర్వహించారు.49వేలకు మించి ఎవ్వరు కూడా డబ్బులు తీసుకు వెళ్లరాదన్నారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఖాదర్,కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు మండలంలో బిఆర్ఎస్ ప్రచారం


కందుకూరు మండలంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కందుకూరు, నవంబర్ 1, ప్రభాతవార్త:** కందుకూరు మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం పెద్ద ఎత్తున సాగుతుంది. నాయకులు టీములుగా ఏర్పడి గ్రామాల వారిగా ప్రచారాన్ని సాగిస్తున్నాయి. బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలే ఎజెండాగా చేసుకుని కొత్త మానుఫేస్టోను తీసుకుని గడప గడపకు వెల్లి ప్రజలను కలిసి అభివృద్దిని చూసి బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్ధిస్తున్నారు. జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి,మార్కెట్‌కమిటీ చేర్మెన్ఎస్ సురేందర్‌రెడ్డి. మన్నె జయేందర్, చిత్రసాయిలు, లక్ష్మన్‌నాయక్, పాండు, లక్ష్మినర్సింహ్మారెడ్డి, అంజయ్య గౌడ్, గణేష్‌రెడ్డి, క్రిష్ణరాంభూపాల్‌రెడ్డి, మేఘనాద్‌రెడ్డి, పరంజ్యోతి, కాకి రాములు ఇలా నాయకులు వేరువేరు బృందాలుగా ఏర్పడికందుకూరు మండలంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో అమలు జరిగిన పథకాలను అభివృద్ధిని వివరిస్తుప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రకటన ఆలస్యంగా రాగా వచ్చిన నాయకుడు ఈ ప్రాంతానికి కొత్తవారు కావడం ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్తిని నేనే అన్నచందంగా ప్రచారాన్ని సాగించిన చిగురింత పారిజాత నర్సింహ్మారెడ్డి తనకు టికెట్టు దక్కక పోవడంతో అతాశులైనారు. వారి వెంట ఇప్పటివరకు సాగిన కాంగ్రెస్ క్యాడర్ నిరాషతోఉన్నారు. నాయకుల మద్య సమన్వయం లోపించినట్లు కనిపిస్తుంది. సమన్వయం కుదిరితేనే కాంగ్రేస్ పార్టీ ప్రచారంలో దూసుకు వెలుతుందని పరిశీలకులు బావిస్తున్నారు. ఇక బిజెపి పటిష్టమైన క్యాడర్ఉన్నా ప్రజల మద్యకు వెల్లడంలో వెనుకబడి పోతుంది. బాజపా పోటీ అభ్యర్థి మీడియాపట్ల అసంతృప్తితోను అక్కసును వెల్లగక్కుతున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రధానంగా మూడు బిఆర్ఎస్, కాంగ్రెస్, బాజపా, ప్రధాన రాజకీయ పార్టీలమద్యే పోటీ ఉంటుందని నామినేషన్‌ల పర్వం పూర్తి అయిన తరువాత ప్రచారం పోటాపోటీగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**పెద్దెముల్, నవంబరు 1, ప్రభాతవార్త :** పెద్దెముల్ మండలం ఊరెంటి తండాలో విష్ణురాథోడ్ మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు తాండూరు కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సమాయాన్ని మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్, రాథోడ్ రతన్, గోపాల్, రాథోడ్ శ్రీకాంత్, శివాజీ, జైసింగ్, రాజు, రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లాల్‌గడిమలక్‌పేట్‌లో పర్యటించిన జడ్పీటిసి అనితలాలయ్య


లాల్‌గడిమలక్‌పేట్‌లో టిఆర్ఎస్ నాయకులతో కలిసి పర్యటించిన శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య,పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, పలువురు నాయకులు

**శామీర్‌పేట, నవంబరు 1, ప్రభాతవార్త** లాల్‌గడిమలక్‌పేట్‌లో శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య పర్యటించారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో బిఆర్ఎస్ గెలుపు కోసం బిఆర్ఎస్ నాయకులతో కలిసి గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్బంగ శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం. అనితలాలయ్య మాట్లాడుతూ మేడ్చల్ ఎమ్మెల్యేగా మరో సారి మంత్రి మల్లారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరటం జరుగుతుందని, బిఆర్ఎస్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధిని,సంక్షేమ పథకాల అమలును చూసి ప్రజలు బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరటం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, సంక్షేమ పథకాలు కూడ ప్రతి ఇంట అందినట్లు జడ్పీటిసి ఎం.అనితలాలయ్య వివరించారు. ఇంటింటా ఆమెతో పాటు బిఆర్ఎస్ నాయకులు పర్యటించి బిఆర్ఎస్ మల్లారెడ్డిని గెలిపించాలని కోరటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లాల్‌గడిమలక్‌పేట్ సర్పంచు సి.వనజశ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచు కె.రమేష్, బిఆర్ఎస్ నాయకులు మురళీచారి, సొసైటీ డైరక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మరి కొందరు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



రాహుల్ గాంధీ పాదయాత్ర ,కార్నర్ మీటింగ్‌కు తరలివెళ్తున్న నాయకులు,గిరిజన మహిళలు

**నందిగామ నవంబర్1,ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణానికి విచ్చేసిన ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ పాదయాత్ర-కార్నర్ మీటింగ్‌కు బుధవారం నందిగామ మండలంలోని గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకుడు మహిళలు,అభిమానులు,మోటర్ సైకిల్ ర్యాలీగా వెళ్లారు.కాంగ్రెస్ జిందాబాద్...వీర్లపల్లి శంకర్ నాయకత్వం వర్ధిలాలంటూ నినాదాలు చేస్తూ వెళ్లారు.తాటిగడ్డ తండాకు చెందిన కాంగ్రెస్ యువనేతలు జెట్టావత్ లక్ష్మణ్ నాయక్ ,జెట్టావత్ వినోద్ నాయక్‌ల ఆధ్వర్యంలో గిరిజన మహిళలు ప్రత్యేక వాహనాలో వెళ్లా వీర్లపల్లి శంకర్,ప్రతాప్ రెడ్డి,మామిడి శ్యాంసుందర్ రెడ్డిల నాయకత్వం వర్ధిలాలి అంటూ నినాదాలు చేశారు.నందిగామలో ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రపాల్ రెడ్డి,మేకగూడలో సర్పంచ్ పాండురంగారెడ్డి, సూక్యానాయక్,చేగూరులో మంకాల శ్రీశైలం,రాజు,వెంకమ్మ గూడలో గుండాల సాములయ్య,నర్స ప్పగూడలో మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ,రంగాపూర్‌లో ఆకుల జ్ఞానేశ్వర్ ,అప్పరెడ్డి గూడలో ఉప సర్పంచ్ సీతారం,మామిడిపల్లిలో నవీన్ గౌడ్,అనిల్ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివెళ్లారు.

## ఎంపిటిసి సభ్యుడికి మాతృవియోగం

### -పరామర్శించిన పలువరు రాజకీయ ప్రముఖులు

**నందిగామ నవంబర్1,ప్రభాతవార్త :** నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన ఎంపిటిసి-3 సభ్యుడు దేపల్లే కుమారస్వామి గౌడ్ తల్లీ జయమ్మ(64) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు.కాంగ్రెస్ సీనియర్ నేత తల్లీ ఆకాల మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు ,ఆయా పార్టీల నేతలు అంతిరెడ్డిగూడకు వెళ్లి కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.షాద్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ హుటాహుటిన అంతిరెడ్డిగూడకు వెళ్లి జయమ్మ మృతదేహంపై పూలమాల వేసి ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పరామర్శించిన వారిలో మాజీ జడ్పివైస్ చైర్మన్ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి,నందిగామ ఎపంటిసిలు చంద్రాపాల్ రెడ్డి,కొమ్ము కృష్ణ,మేకగూడ సర్పంచ్ పాండు రంగారెడ్డి, కొత్తూరు మాజీ సర్పంచ్ జె.సుదర్శన్ గౌడ్,ఆయా పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు,ఆయా శాఖల అధికారులు,కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులున్నారు.

## చంద్రబాబు విడుదల పట్ల దేశం నేతల హర్షం

**నందిగామ నవంబర్1,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకుడుకు మధ్యంతర బెయిల్ రావడంతో తెలుగుదేశం పార్టీ నేతలు ,తెలుగు మహిళలు హర్షం వ్యక్తం చేశారు.బాబు బెయిల్‌పై విడుదల కావడాన్ని హర్షిస్తూ నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జిల్లెల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు టపాకాయలు కాల్చీ మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ....ఎలాంటి మచ్చలేని మాజీ సిఎం చంద్రబాబును అరెస్ట్ చేసి రాజకీయ వేధింపులకు గురి చేయడం జగన్ ప్రభుత్వం నియంతృత్వానికి రానున్న రోజులలో ప్రజలు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

## సంక్షేమ పథకాలే....బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

### -వారంటీలేని గ్యారంటీలు మనకు వద్దు

### -బీఆర్ఎస్ ప్రచారంలో సీనియర్ నేతల పిలుపు



నందిగామలో అమృతమ్మ ఇంటి వద్ద ప్రచారం నిర్వహిస్తున్న నాయకుల దృశ్యం

**నందిగామ నవంబర్1,ప్రభాతవార్త :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని ప్రజాసంక్షేమ పథకాలు అములు అవుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు,కన్నీళ్లు,చీకటేనని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు. బుధవారం నందిగామ మండల కేంద్రంలో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటికి తిరిగి బీఆర్ఎస్ మేనీఫెస్టో పథకాలను వివరించారు.ఎళ్లవేళలా నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ముచ్చటగా మూడోసారి గెలిపిస్తే మంత్రి కావడం గ్యారంటీ అని,మన జీవితాలు వెలగడం ఖాయమన్నారు.కాంగ్రెస్ ప్రకటించన గ్యారంటీలను నమ్మి మోసపోవద్దన్నారు.ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు తప్పుడు కిష్టయ్య,దార సురేష్,అడ్వకేటు విక్రంశర్మ, ఉమ్మెంతాల స్వామి,చించోటీ కృష్ణ గౌడ్,ఎండి రీయాజ్,జాంగారి రాములు,ఎర్రగారి రమేష్,కోర్న గోపాల్,శివ్వగల్ల రమేష్,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## వెల్జాల్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**తలకొండపల్లి నవంబర్1,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బిఆర్ఎస్ సినియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే 30 రోజుల కార్యకర్తలు అందరూ కృషి చేసి మూడోసారి ముఖ్యమంత్రి కెసిఆర్ గెలిపించాలని నాలుగోసారి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,పాక్స్ చైర్మన్ రవి,గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్,వార్డు సభ్యులు యాదయ్య,విజయ్ కుమార్,శ్రీరామ్,జంగయ్య,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నరేందర్ గౌడ్,నాయకులు మోహన్ లాల్,రాజు,శ్రీను,గోవర్ధన్ గౌడ్,వెంకటయ్య,శ్యాంసందర్ రెడ్డి,అభిలాష్ గౌడ్,రమేష్, సంపత్,అంజి,శ్రీశైలం,కృష్ణయ్య,జగన్,రాజు,కిరణ్ పాల్గొన్నారు.

## షాద్‌నగర్ తరలిన కాంగ్రెస్ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 01,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల నుంచి బుదవారం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు షాద్‌నగర్ పట్టణ కేంద్రానికి తరలి వెల్లారు, ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధి బస్సు యాత్రకు నాయకులు తరలి వెల్లినట్లు ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియమ్మకు కానుకగా ఇద్దాం

### -కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్

**షాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి సోనియాగాంధీకి బహుమతిగా ఇద్దామని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని మన్మర్రి, బోడంపహాడ్, అప్పారెడ్డిగూడ, లింగారెడ్డిగూడ, అంతారం, కుర్వగూడ, సర్దార్‌నగర్, కక్కులూర్, కేసారం గ్రామాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ.... 4కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి అప్పటి యూపీఏ చెర్‌పర్సన్ సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కృతజ్ఞతగా సోనియమ్మకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి కానుకగా ఇద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల్లో బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటిలను తప్పకుండా నెరవేర్చుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉన్నప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, అన్ని సంక్షేమ పథకాలు అందాయన్నారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఒకేసారి రూ.1లక్ష రుణమాఫీని చేసినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. ధరణి పేరుతో పేద ప్రజల భూములను లాకొని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అధికారంలోకి వస్తే ఒకే ఇంట్లో ఇద్దరు అర్హులు ఉంటే కూడా పించన్లు అందిస్తామన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానన్నారు. చేవెళ్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి పాటుపడుతానన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, టీపీసీసీ మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి అశ్వక్‌అలీ, సీనియర్ నాయకులు రవీందర్,అక్తర్‌పాష, రషీద్‌పటేల్, పెంటారెడ్డి, మాజీ సర్పంచులు చెన్నయ్య, యాదగిరి,బుచ్చయ్య,సత్యనారాయన,రవీందర్‌నాయక్, ముక్కురవి, నాయ కులు వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యాదయ్య, నర్సింలు, చంద్రయ్య, శ్రీనివా స్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, శ్రీరాంరెడ్డి, సుభాష్‌రెడ్డి, గౌరీశ్వర్, విజయారెడ్డి, భాష్కర్ గౌడ్, సంతోష్‌రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఇంటికో ఉద్యోగం నా లక్ష్యం : ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

### - ఫాక్స్‌కాన్‌తో 35వేల ఉద్యోగాలు కల్పిస్తాం

### - 58 కొట్లతో కొంగరకలాన్ అభివృద్ధి



కొంగరకలాన్‌లో ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రతి ఇంటికో ఉద్యోగం అదించడమే తన లక్ష్యమని బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు.మండల పరిధిలోని కొంగర కలాన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ...కొంగరకలాన్‌లో అంతర్జాతీస సంస్థ ఫాక్స్ కాన్ పరిశ్రమ ఏర్పాటుతో ప్రత్యేక్షంగా,పరోక్షంగా సుమారు 35వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన హామీనిచ్చారు.ఫాక్స్ కాన్ పరిశ్రమే కాకుండా నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు వస్తున్నాయని దీంతో మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు.ఎంకెఆర్ ఫౌండేషన్ ఉచిత శిక్షణతో వెయ్యికి పైగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని చెప్పారు. ఐదేండ్లల్లో కొంగరకాలాన్‌ను ప్రపంచంలోనే గుర్తింపు తీసుకవచ్చాం. మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి మంచినీరు తీసుకవచ్చాం.మన ఊరు-మన బడితో గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను అన్కిన వసతులతో అభివృద్ధి చేసామన్నారు.300సర్వే నెబర్‌లో పేదలకు భూములు ఇస్తామన్నారు.అసైన్డ్ భూములకు అవసరాలకు విక్రయించే విదంగా పట్టా హక్కులు కల్పింస్తామని చెప్పారు.కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్పొరేషన్ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ గుప్త, ఆధిబట్ల మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ కొరె కళమ్మ జంగయ్య, కౌన్సిలర్లు వనం శ్రీనివాస్,కో-అప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు జంగయ్య, కార్యదర్శి పయిళ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు బాబులు,నాయకులు నారాయణ,శ్రీనివాస్ గౌడ్, నర్సగల్ల ప్రవీణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్‌లో భారీ చేరికలు...

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల మండలం నుండి భారీగా యువత రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి సమక్ష్యంలో పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు.

# ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందాయి : ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి.



కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి.

**దోమ.నవంబర్ 1 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం మరోసారి అదికారంలోకి వచ్చేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు.బుదవారం నాడు మండల పరిదిలోని తిమాయపల్లి గ్రామ శివారులోని ఎస్‌జి గార్డెన్‌లో గ్రామస్తాయి భూత్‌కమిటి మెంబర్ల సమావేశంలో పాల్గోన్నారు.ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోసం మండలంలోని అన్ని గ్రామాల్లో 100 మంది ఓటర్లకుఒక భూత్ మెంబర్‌ను అప్పగించి బాద్యతలు అప్పగించాలని అన్నారు.మండలములో గతఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మెజారిటి ఇచ్చారని వచ్చె ఎన్నికల్లో కూడ బారి మెజారిటి సాదించుటకు ప్రయత్నించాలని కోరారు.దోమ మండలములోని అన్ని గ్రామాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందినాయనిపథకాల ప్రచారం ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని తెలిపారు.ఇతర పార్టీల నాయకులు చెప్పె కళ్ళబొళ్ళి మాటలునమ్మి మోసపోవద్దని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయని ఈవిషయాలు ప్రజలకు తెలుపాలని అన్నారు.వచ్చే ఎన్నికలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయబోతున్న14 రకాల పథకాలను వివరించారు.గతంలో కుటుంబంలోఒక్కరికి మాత్రమే బీమా ఉండెదని,ఈసారి తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటి కుటుంబ సభ్యులందరికి కేసిఆర్‌బీమా పథకం అమలుచేయబోతున్నట్లుప్రీమియం మెత్తం ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు.పింఛన్లు పెంచడం,రైతుబంధు రూపాయలు పెంచడం,నాలుగు వందలకు గ్యాస్ సిలిండర్,ఇండ్ల స్థలాలు,ఇవ్వడం,గృహలక్ష్మి పథకం ద్వారా అందరికి ఇల్లు నిర్మాణం,అన్ని వర్గాల ప్రజలకు గురకుల పాఠశాల ఏర్పాటు,సౌబాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతి ఇంటి మహిళలకునెలకు మూడు వేలు అందించడము,ఆరోగ్యశ్రీ పథకం రూపాయలు 15 లక్షలు పెంచడము జరిగిందని అన్నారు.ప్రభుత్వం అమలు చేయబోతున్న పథకాలపై పోస్లర్లను ప్రతి గ్రామానికి రెండు రోజుల్లో అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమములో దోమ జడ్‌పిటిసి నాగిరెడ్డి,వైస్‌యంపిపి మల్లేశం,దోమ సర్పంచ్ రాజిరెడ్డి,మండల రైతుసమన్వయఅద్యక్షులు లక్ష్మయ్య, మండల పార్టీ అద్యక్షులు గోపాల్‌గౌడ్,మాజియంపిపి రాజగోపాలాచారి,కోఆప్షన్ ఖాజ పాషా,జగత్‌రెడ్డి,మాజి కోఆప్షన్ సలీం,సర్పంచులు,యంపిటిసిలు,వివిద గ్రామాల కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఎన్నికల నామినేషన్‌లను సకాలంలో వేయాలి

### -ఎన్నికల ఖర్చులను వివరాలు తెలుపాలి

### -చేవెళ్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం



ఆర్డిఓ కార్యాలయంలో వివిధ రాజకీయపార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం

**చేవెళ్ల, నవంబర్ 1, ప్రభాతవార్త** ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్దులు తమ నామినేషన్‌లను సకాలంలో వేయాలని చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం సూచించారు.బుధవారం చేవెళ్ల ఆర్డిఓ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చేందిన రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం మాట్లాడుతూ ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్దులు తమ నామినేషన్ లను పూర్తిగా చదువుకుని వివరాలను పూర్తి చేసి సమర్పించాలన్నారు. నామినేషన్‌ను సక్రమంగా పూర్తి చేయకంటే తిరస్కరిస్తామన్నారు. ఎన్నికల్లో నియమ నిబందనలను పాటించాలన్నారు. నిబందలనలను అతిక్రమించితే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల్లో ఖర్చుల వివరాలను సక్రమంగా వివరించాలన్నారు. ఎన్నికల్లో వ్యయం చేసిన ప్రతి రూపాయికి లెక్క చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణా, ఆర్డిఓ కార్యాలయ డిప్యూటి తహసీల్దార్ రాజశేఖర్,వివిధ పార్టీల నాయకులు రామస్వామి, చందు తదితరులు పాల్గోన్నారు.

### కాంగ్రెస్ పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలి : రేవంత్‌రెడ్డి

**కొడంగల్,నవంబర్ 1ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని టీపీసీసీ అద్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామ ఉపసర్పంచ్‌తో పాటు సుమారు 100 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు హైద్రాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లోని ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలతో పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్బంగా కార్యకరక్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతు రాష్ట్రంలోనే కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీ మోజార్టీ రికార్డు స్దాయిలో నిలిచేలా సమిష్టిగా కృషి చేయాలన్నారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు నందారం ప్రశాంత్ పాల్గొన్నారు.అలాగే మండల పరిధిలోని ఖాజాఅహ్మద్‌పల్లి,బూరర్జుఖాన్‌పల్లి,చిన్ననందిగామ,కోస్గీ,మద్దూర్ మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

## బిజెపి మండల ఉపాధ్యక్షుడిగా గౌతం రెడ్డి ఏకగ్రీవం



**మొయినాబాద్, నవంబర్,11 ప్రభాతవార్త :** బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షునిగా సురంగల్ గ్రామానికి చెందిన గౌతం రెడ్డికి మండల ఉపాధ్యాక్షుడిగా ఏకగ్రీవంగా తీర్మాణించారు, మంగళవారం మొయినాబాద్ మండలంలోని పెద్దమంగళారం రెవెన్యూలోగల పద్మావతి గార్డెన్‌లో సాయంత్రం బిజెపి, విసృతస్దాయి సమావేశం నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిధిలుగా బిజెపి రాష్ట్ర నాయకులు, చన్‌వెల్లి ప్రభాకర్ రెడ్డి, కంజర్ల ప్రకాష్, మాజి ఎమ్మెల్యే రత్నం, హాజరయ్యారు, ఈ సందర్బంగా మండలంలోని పలుగ్రామాల యువకులు పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరారు, వారిని వచ్చినటువంటి ముఖ్యఅతిధిలు పార్టీలోకి ఆహ్వానం తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగరవేసే సమయం వచ్చిందని, పార్టీకి చేవెళ్ల గడ్డపై మంచి రోజులు వచ్చాయని, ప్రజలు బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని తెలిపారు, అనంతరం పార్టీ కార్యాక్రమాల్లో చురుగ్గా పాల్గోంటు, పార్టీ కోసం ఆహర్ణిషలు కష్టపడుతు, ప్రజాదారణ పోందుతున్న సురంగల్ గ్రామానికి చెందిన యాలాల గౌతం రెడ్డికి మండల బిజెపి ఉపాధ్యాక్షుడిగా నియమించారు, ఈ సందర్బంగా గౌతం రెడ్డి మాట్లాడుతూ నా పై పార్టీ పెద్దలు నమ్మకముంచి మండల స్దాయి పదవిని నాకు అప్పజెపినందుకు, పార్టీ పెద్దలకు, కృతజ్ఞాతలు తెలుపుతూ, వారి నమ్మకాన్ని నిలబెడుతానని, ప్రజల కోసం పనిచేస్తు, పార్టీని బలోపేతం చేస్తానన్నారు, ఈ కార్యాక్రమంలో మండల అధ్యక్షుడు మధుసుదన్ రెడ్డి, మండల కార్యాదర్శి గుమ్మాల సీతారాం రెడ్డి, నిర్దుల ఇంద్రారెడ్డి, కోంగరి నారం రెడ్డి, కురువ శ్రీశైలం, ఎల్లని భూషన్, కందికొండ ప్రశాంత్ తధితరులు పాల్గోన్నారు,

### వ్యవసాయక్షేత్రంలో లక్ష రూపాయల వస్తువులను దోచుకెళ్లిన దొంగలు

**కందుకూరు, నవంబర్ 1, ప్రభాతవార్త:** మండల పరిదిలోని కందుకూరు గ్రామంలో నరోత్తంరెడ్డి వ్యవసాయ క్షేతంలోదొగలు పడి విలువైన వస్తువులు వ్యవసాయ యంత్రాల పనిముట్లు అపహరించుకు పోయారు. బాదితుని కథనం ప్రకారం హైద్రాబాద్ ఫార్మాసిటి ప్రధాన రహదారికి సమీపంలో కందుకూరు గ్రామానికి చెందిన రైతు సురసాని నరోత్తంరెడ్డి వ్యవసాయక్షేతం ఉంది. మంగళవారం సాయంత్రం పొలంలో పనిచేసే పాలేరులు (జీతగాల్లు) పొలం పనులు ముగించుకుని సాయంత్రం 7 గంటల సమయంలో వ్యవసాయ క్షేతంలో ఉన్న గెస్ట్‌హౌజ్, మరియు సామాను బద్రపరిచే గదులకు తాలాలు వేసి వ్యవసాయ క్షేత్రం నుండి ఇంటికి వెల్లిపోయారు. అదే రాత్రి సమయంలో వ్యవసాయ క్షేతంలోకి ప్రవేశించిన దొంగలు గదలకు వేసిన తాలాలను పగులగొట్టి ఇన్‌వర్టర్‌ను, ట్రాక్టర్ బ్యాటరీలను, విలువైన పనిముట్లను దొంగిలించుకుపోయినట్లు తెలిపారు. అపహరనకు గురైన వస్తువుల విలువ సుమారు లక్షరూపాయల వరకు ఉంటుందని అయన తెలిపారు. ఈ విషయమై పరిసరాలలో ఉన్న వ్యవసాయ క్షేత్రాలలోని వారిని ఈరా తీయగా రాత్రి సుమారు 9 గంటల సమయంలో బలమైన శబ్దాదలు వినిపించాయని అటో చప్పుడు వచ్చిందని చెప్పినట్లు ఫాంహౌజ్ యజమాని నరోత్తంరెడ్డి తెలిపారు. ఈ విషయమై పోలీసులకు పిర్యాదు చేయడం జరిగిందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అయన తెలిపారు.

## ఆశీర్వదిస్తే అండగా ఉంటా : ఆచారి



ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి అభ్యర్థి ఆచారి

**మాడ్గుల,నవంబర్01,ప్రభాతవార్త:-** కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే పేద ప్రజలకు అండగా ఉంటానని కల్వకుర్తి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు.మంగళవారం మండలంలోని మాడ్గుల,జైరాంతాండ, బాలుతాండ, నర్సయపల్లి,కొల్కులపల్లి,గుడితాండ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్వకుర్తి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించాలనికోరారు.తాను 40 సంవత్సరాలు రాజకీయ జీవితంలో పదవులకోసం ఏ పార్టీ మారలేదని ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడానని వివరించారు.ఒక్క సారి ఎమ్మెల్యేగా అదరించాలని ఓటర్లను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేశ్,జిల్లా నాయకులు దండు శ్రీనివాస్‌గౌడ్,సుదర్శన్‌రెడ్డి,మట్ట వెంకటేశ్ గౌడ్,కమేలేశ్వర్,గౌని మల్లేష్‌గౌడ్,జగన్,మండల అధ్యక్షులు పెద్దయ్య యాదవ్,కాటంగౌడ్,కాస పర్వతాలు,రామకిషన్‌జీ,రమేష్ యాదవ్,మధు, పాండ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య రాజకీయాలు మానుకోవాలి



ఉప తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 01,(ప్రభాతవార్త):** కాంగ్రెస్ నాయకులు హత్య రాజకీయాలు మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు హాఫీజ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడి సరికాదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుదవారం తహసీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, జబ్బార్, కొండి యాదయ్య, శివమౌళి, మోత్యనాయక్, మాణెయ్య, అక్రమ్, నర్సింహులు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

### గురుకుల మహిళాడిగ్రీ కళాశాలలో

### జువాలజీ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**మొయినాబాద్, నవంబర్,1 ప్రభాతవార్త :** గురుకుల డిగ్రీ కళాశాలలో జువాలజీ లెక్చరర్ కోరకు ధరఖాస్తులను ఆవ్వానిస్తున్నారు, మొయినాబాద్ మండల పరిధిలోని ఎత్బార్‌పల్లి గ్రామ పరిదిలోని ఎస్‌వి, ఇంజనీరింగ్ కళశాల బిల్గింగ్‌లో గల వికారాబాద్ గురుకుల మహిళా డిగ్రి కళశాల నందు, భోదన కోసం పార్ట్‌టైమ్ ప్రతిపాదికన లెక్చరర్‌గా పనిచేయుటకు ఆసక్తిగల మహిళ అభ్యర్థుల నుండి ధరఖాస్తును స్వీకరిస్తున్నట్లు, కళశాల ప్రిన్సిపాల్ డి,కె. శ్రీనివాస్ శర్మ ఒ ప్రకటనలో తెలిపారు, అభ్యర్దులు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులు పోంది ఉండాలని తెలిపారు, పి.ఎచ్.డి, నెట్.సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, ప్రిన్సిపాల్ తెలిపారు, అభ్యర్దులు తమ ధరఖాస్తులకు సర్టిఫికెట్ కాఫీలను జతచేసి ఈ నెల 2వ తేదిన సాయంత్రం 4 గంటలలోగా మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట సమీపంలో ఎస్‌వి విద్యాసంస్దల క్యాంపస్‌లో ఉన్న డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయానికి అందజేయాలని డా. శర్మ తెలిపారు, స్కృనింగ్ టెస్ట్, డిమోద్వారా ఉద్యోగ నియామకం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు, పూర్తి వివరాల కోరకు సంప్రదించాల్సిన ఫోన్ నెం :8374915652

### యుగతులసి పార్టీకి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు



యుగతులసి పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి శివ కుమార్‌కు దరఖాస్తును అందజేస్తున్న సుధాకర్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త:** యుగ తులసి పార్టీ నుండి తనను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని సుధాకర్ రెడ్డి ధరఖాస్తు చేసుకున్నారు.ఆ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి శివ కుమార్‌ను గోమహాక్షేత్రం గోశాలలో కలిసి మంగళవారం తన అభ్యర్థనను అంధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరంతనం గోమాత కోసం పోరాడుతు అనేక కార్యక్రమాలు చేస్తున్న తనకు టికేట్ ఇవ్వాలని కొరారు.రానున్న రోజుల్లో గోమాత రక్షణకు పాటుపడతానని చెప్పారు.

## ఇ.పట్నం బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

### - కాంగ్రెస్‌లో చేరిన నీల్ల బాను గౌడ్



కాంగ్రెస్ పార్టీలో చెరుతున్న ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి కౌన్సిలర్ నీల్ల భానుగౌడ్

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.మంచాల ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి కౌన్సిలర్ నీల్ల భానుగౌడ్, నాయకులు రాఘవేందర్, అమీర్‌లు బుదవారం టిపిసిసి ఉపాధ్యక్షులు,ఇ.పట్నం అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అదేవిదంగా టిడిపి నుండి మంచాల మండలం ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డితో పాటు ఎంపిటిసి కావలి శ్రీనివాస్, బోడకొండ సర్పంచ్ బిచ్చునాయక్, మాజి జెడ్పిటిసి హున్న నాయక్, మాజి సర్పంచ్ వీరేష్, ఆనంద్, మాజి ఎంపిసి రాములు, శ్రీకాంత్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం లక్ష్మి పతిగౌడ్‌ను టిపిసిసి ఉపాధ్యక్షులు,ఇ.పట్నం అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి కలిసి మద్ధతు తెలపాలని కోరారు.కార్యక్రమంలో జెడ్పిటి సి మహిపాల్, నాయకులు మంకాల దాసు, గురునాద్ రెడ్డి తదితరులున్నారు.

### మంచాల నుండి...

మంచాల మండలం మనోరమబాద్ నుండి భారీగా యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు.బుదవారం ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు నంద కిషోర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిని టిపిసిసి ఉపాధ్యక్షులు,ఇ.పట్నం అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.కార్యక్రమంలో ఈగల యాదయ్య, రవి, పెర్క సత్తయ్య, భూపాల్, వెంకటయ్య తదితరులన్నారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 1, ప్రభాతవార్త:** విద్యుత్ స్తంభాన్ని డీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుదవారం ఉదయం ఆధిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం...జైసూర్య పట్నం నుండి నాదర్గుల్ వెళ్తున్న సమంలో విద్యుత్ స్తంభాన్ని డీ కోట్టడంతో తలకు గాయాలై తీవ్ర రక్త స్రావంతో వ్యక్తి మృతి చెందిడు. మృతుడు ప్రమోద్ (24) వడ్రంగి పని చేసుకుంటూ అబ్దుల్లాపూర్మెట్‌లో నివాసముంటున్నాడు.కేసు దార్యాప్తులో ఉన్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

